తాండవిస్తున్న అపరిశుభ్రత

- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ
- ఇబ్బందుల్లో గ్రామీణులు
- పట్టించుకోని అధికారులు

బొమ్మనహాళ్: మండలంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లోని కాలనీలు, రోడ్లు ఇలా ఎక్కడ చూసినా మురుగు నీరే దర్శనమిస్తోంది. నాయకులు, అధికారులు స్వచ్ఛాంధ్ర అంటూ ఆర్భాటాలకు పరిమితమవుతున్నారే తప్ప సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమవుతున్నారని ప్రజలు ఆవేదన వ్య క్తంచేస్తున్నారు. సిద్దరాంపురం , కురువల్లి, చంద్రగిరి, ఉద్దేహాళ్, దర్గాహొన్నూరు, ఉంతకల్లు గోవిందవాడ, నేమకల్లు, బొల్లనగుడ్డం, కల్లుహోళ, గోనేహాళ్, సింగానహళ్లి, కల్లుదేవనహళ్లి తదితర గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. ముఖ్యంగా సిద్దరాపురంలోని రోడ్డు మోకాలి లోతు వరకూ నీరు నిలిచి కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఉద్దేహాళ్ గ్రామంలో పందులు వీధుల్లో స్వైర విహారం చేస్తున్నా..పట్టించునే వారే లేకుండా పోయారు. చిన్నపాటి వానలకే రోడ్లపై రోజుల తరబడి నీరు నిల్వ అవుతుండడతో వ్యాధులు వ్యాపిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వల్లో పూడికలు తీయకపోవడంతో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోతోంది. కాలనీల్లో చెత్త, మురుగునీరు ఇళ్ల ముందు నిల్వ ఉండడంతో జీవనమే కష్టంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన సమాధానం చెప్పలేకపోతుండడంతో ప్రజలు మండిపడుతున్నారు.

ప్రబలుతున్న విష జ్వరాలు

ఇటీవల కురిసిన వర్షాలకు పారిశుధ్య లోపంతో..దోమలు వ్యాప్తి చెంది గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలాయి. చంద్రగిరి, కురువల్లి, సిద్దారాంపురం, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, ఉంతకల్లు,



సిద్దరాంపురంలో సీసీ రోడ్డుపై నిలిచిన మురుగునీరు



ఉద్దేహాళ్‌లో గుంపులుగా సంచరిస్తున్న పందులు

నేమకల్లు, దర్గాహొన్నూరు, గోవిందవాడ, బొల్లనగుడ్డం, కల్‌హోళ, బండూరు, దేవగిరి తదితర గ్రామాల్లో ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో వైద్య సేవలు అందిచడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, వాస్తవానికి మాత్రం ఏ శుభ్రతా పనులు జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో, శుభ్రత కార్యక్రమాలు కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమైపోతున్నాయని గ్రామీణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామనే హెచ్చరికలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని, ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని గ్రామాలన్ని మురుగుకూపం నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

రోగాల బారిన పడుతున్నాం



గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టడం లేదు. ఎక్కడ చూసినా మురుగునీరు, చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. దోమలు విజృంభిస్తున్నాయి. డ్రైనేజీలతో సహజీవనం చేస్తున్నాం. రోగాల బారిన పడుతున్నాం. అధికారులు పట్టించుకోవడం లేదు. పారిశుధ్యం మెరుగుపరచి, దోమల నుంచి విముక్తి కల్పించండి. **– లక్ష్మన్న, సిద్దరాంపురం**

దోమల నివారణ చేపట్టండి



గ్రామంలో చెత్తా చెదారం తొలగించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలి. మురుగు రోజుల తరబడి ఉండడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. తలుపులు మూసుకుని ఉన్నా కంపు భరించలేకపోతున్నాం. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వరాలతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి, మందులు ఇవ్వాలి. **– విమలమ్మ, చంద్రగిరి**

అధికారులు పట్టించుకోవడం లేదు



ఇంటి ముందు నిత్యం మురుగునీరు ఉంటోంది. ఏదైనా వాహనం వెళ్లితే మురుగు ఇళ్ల ముందు పడుతోంది. దీనికి తోడు దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా సమస్యను పట్టించుకోవడం లేదు. స్వచ్ఛాంధ్ర అంటూ అధికారులు ఆర్భాటం చేస్తున్నారే తప్ప గ్రామాల వైపు చూడడం లేదు. **– రామన్నగౌడ్, సిద్దరాంపురం**

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని పురపాలక సంఘంలో ఉన్న కౌన్సిల్ హాల్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆదివారం తెలిపారు. సమావేశంలో పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజా సమస్యలపై చర్చిస్తామన్నారు. వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, విభాగాల వారిగా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



రాయదుర్గంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

రాయదుర్గంటౌన్: స్థానిక ఏపీ ఎన్జీఓ భవనంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ కోశాధికారి నాగయ్య, నాయకులు శంకర్, గంగాధర్, సురేష్, మారేష్, నాగరాజు, హనుమంతు, శ్రీధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని కె.కొత్తపల్లిలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, మండల కార్యదర్శి బాబావలి, నాయకులు విజయ్, ప్రశాంత్, రవీంద్ర, భరణి తదితరులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్లుప్తంగా

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట



వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త రంగయ్య

కుందుర్పి: మండల సరిహద్దులోని కర్ణాటక వైఎన్‌హెచ్ కోట గ్రామంలో ఆదివారం నూతన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త , మాజీ ఎంపీ తలారి రంగయ్య అతిథిగా హాజరయ్యారు. వైఎన్‌హెచ్ కోట బస్టాండ్ నడిబొడ్డున ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహానికి వాల్మీకి నాయకులతో కలిసి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, కన్వీనర్లు గోళ్ల సూరి, చంద్రశేఖర్, హనుమంతురాయుడు, ఎంఎస్ రాయుడు, జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంపల్లి కృష్ణమూర్తి, మున్సిపాల్ చైర్మెన్ రాజ్‌కుమార్, మహిళ అధ్యక్షురాలు నాగలక్ష్మి, మంజులమ్మ, దొడగట్ట మురళి, మంజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ

కుందుర్పి: వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదివారం సత్యనారాయణశాస్త్రిని పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పార్టీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, పార్టీ సీనియర్ నేతలతో కలిసి గ్రామ కమిటీల ఎంపిక, పార్టీ బలోపేతంపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి, మండలపల్లి భీమప్ప. మాజీ జడ్పీటీసీ రాజగోపాల్, సర్పంచులు ప్రభాకర్, వన్నూర్‌రెడ్డి, అతావుల్లా, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: పట్టణంలోని గరీబ్‌నగర్‌లో నివాసముంటున్న ప్రైవేట్ బస్సు డ్రైవర్ ప్రవీణ్ కుమార్ కుమార్తె, 3వ తరగతి విద్యార్థి అనూజ్ఞ కేన్సర్‌తో బాధపడుతోంది. బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో చిన్నారికి చికిత్స చేయిస్తున్నారు. ఆపరేషన్ చేయించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో వారు బద్దే నాయక్‌ను సంప్రదించారు దీంతో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ ఆదివారం ట్రస్ట్ తరపున చిన్నారి వైద్య ఖర్చులకు రూ.50 వేలను కుటుంబ సభ్యులకు అందించారు.

దశభుజ మహా గణపతికి పూజలు



అలంకరణలో దశభుజ మహా గణపతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఆత్మకూరు వీధిలో వెలసిన దశభుజ మహాగణపతికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం కావడంతో స్వామి వారి దర్శనం కోసం స్థానిక భక్తులే కాక కర్ణాటక నుంచి కూడా అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం



వినీతను సత్కరిస్తున్న కురుబ సంఘం నాయకులు

వజ్రకరూరు: గడేహోతురు గ్రామానికి చెందిన కురుబ వినీత ఇటీవల డీఎస్సీలో ఎస్‌జీటీగా ఎంపికైన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఆదివారం గడేహోతురులో కురుబ సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు ఇద్దరూ లేకపోయిన పట్టుదలతో చదివి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. యువత ఆమెను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కురుబ సంఘం మండలాధ్యక్షుడు చిన్న హోతురు ప్రసాద్, మండల నాయకులు చాబాల ఈశ్వరయ్య ,నరేంద్ర, గో పాల్, లాలెప్ప, పెద్ద హోతురు ఈశ్వరయ్య, అట్టెలహరి, సదానంద, శ్రీనివాసులు, బీరప్పస్వామి పూజార్లు చిన్నహోతురు లింగన్న, గడేహోతురు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అండగా ఉంటాం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య



వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఎదుట డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రంగయ్య, నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండేందుకే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారని కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తెలియజేశారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి డిజిటల్ బుక్ పోస్టర్లను తలారి రంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ... కళ్యాణదుర్గం నియోజవర్గంలో ఎక్కడైన పార్టీ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తే డిజిటల్ బుక్-క్యూర్ కోడ్‌లో నమోదు చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులకు వైఎస్ జగన్ అండగా ఉంటారని, కూటమి నాయకులు, కార్యకర్తల అరాచకాలకు తగిన బుద్ధిచేప్పేందుకే డిజిటల్ బుక్‌ను తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, మండల కన్వీనర్లు గోళ్ల సూరి, సుదీర్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎస్ రాయుడు, హనుమంతురాయుడు, మండల ఉపాధ్యక్షులు మల్లాపురం మల్లి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, కౌన్సిలర్లు లక్షన్న, పరమేశ్వరప్ప, రాము, సర్పంచ్ హనుమంతురాయుడు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు ఎర్రంపల్లి కృష్ణమూర్తి, రామాంజినేయులు, చరణ్, దొడగట్ట మురళి, బోరంపల్లి రామిరెడ్డి, అంజి, కిరిటీ, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, మాజీ మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు, మహిళా నేత నాగలక్ష్మి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి యువజన, విద్యార్థి విభాగాలు క్రియాశీలకంగా పని చేయాలని ఆ పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన పార్టీ యువజన, విద్యార్థి విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను విద్యార్థి, యువజన విభాగాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాల పేరుతో మోసగించడం, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన వైనాన్ని వివరించాలన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి మోసగించారన్నారు. సీఎం చంద్రబాబు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాడన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను మంత్రి లోకేష్ భ్రష్టుపట్టించారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ యువజన, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

జగజ్జననీ పాహిమాం..

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

– సాక్షి బృందం



కళ్యాణదుర్గంలో అన్నపూర్ణేశ్వరిగా చౌడేశ్వరీదేవి



కళ్యాణదుర్గంలో కాత్యాయనిగా వాసవీమాత



తాళ్లకెరలో లలితాదేవిగా రుద్రకాళి



గోవిందవాడలో వెన్న అలంకరణలో వాసవీమాత



కణేకల్లులో గాయిత్రీదేవిగా కనకదుర్గమ్మ



వజ్రకరూరులో చండీదేవిగా శ్రీలలితాత్రిపురసుందరి



మహాలక్ష్మి రూపంలో పెన్నహోబిలం ఉద్భవ మహాలక్ష్మి



ఉరవకొండలో మహచండీదేవి రూపంలో జగదీశ్వరీ అమ్మవారు



మహచండీ దేవి అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరి



బూదిగుమ్మలో మహాలక్ష్మి అలంకరణలో పద్మావతి అమ్మవారు


సచివాలయంలోకి వెళ్లాలంటే మురుగు దాటాల్సిందే..!



సచివాలయం ముందు మురుగు నీరు ప్రవహిస్తున్న దృశ్యం

కూడేరు: ఉదిరిపికొండలో అధికారులు, ప్రజలు ఈ మురుగు నీటిని దాటుకొనే సచివాలయంలోకి వెళ్లాల్సి వస్తోంది. మరొక పక్క మురుగు కంపుకొడుతోంది. డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇళ్ల ముందు వంట పాత్రలు, దుస్తులు శుభ్రం చేసిన నీరు వృథాగా పారుతూ సచివాలయం ముందు ప్రవహిస్తోంది. మురుగునీటిలో దోమలు ప్రబలు ప్రజలు రోగాల బారినపడుతున్నారు. మండల, జిల్లా ఉన్నతాధికారులు సచివాలయాన్ని పర్యవేక్షించేందుకు వస్తుంటారు. కానీ మురుగును పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీలు ఏర్పాటు చేసి సచివాలయం వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



గడేహోతురు వద్ద రహదారిపై ముళ్ల కంచె ఏర్పాటు చేసిన దృశ్యం

వజ్రకరూరు: గడేహోతురు గ్రామ సమీపంలోని ఉరవకొండ-గుంతకల్లు ప్రధాన రహదారిపై ఏర్పడిన రంధ్రం ప్రమాదకరంగా మారింది. స్థానికులు రంధ్రం చుట్టు ముళ్ల పొదలతో కంచెను ఏర్పాటుచేశారు. ఈ రహదారి గుండా నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయాల్లో ఈ రహదారి ద్వారా రాకపోకలు సాగించే వాహనదారులు ఏమాత్రం ఆదమరచినా పక్కనే ఉన్న కాలువలోకి పడి పోయే అవకాశాలు ఉన్నాయి. నిత్యం అధికారులు ఈ దారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు, వాహనదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పడ్డ రంధ్రాన్ని పూడ్చి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.



కూడేరులో అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



బెస్తరపల్లిలో అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కూడేరు: కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04లో పదో తరగతి చదివిన విద్యార్థులు సమావేశం నిర్వహించారు. అనేక సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకరికొకరు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు నబిరసూల్(హెచ్ఎం), చలమయ్య నాయుడు, శ్రీనివాసులు, అలివేలమ్మ, సౌభాగ్య, శివ శంకర్, రామాంజనేయులను ఘనంగా సన్మానించారు. ఎవరెవరూ ఏఏ రంగాల్లో స్థిరపడింది చెప్పుకున్నారు. అక్కడే భోజనాలు చేసి సంతోషంగా సాయంత్రం వరకు గడిపారు. ఆ బ్యాచ్‌కు చెందిన అవరకూరు శివరాజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని భార్యకు రూ.20 వేలు, కమ్మూరుకు చెందిన అనిత భర్త చనిపోవడంతో రూ.20 వేలు చెప్పున ఆర్థిక సాయాన్ని అందజేశారు.

కుందుర్పి: మండలంలోని బెస్తరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2005 మధ్య కాలంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అదే పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో చదివి ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.